సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శనివారం 27 ఏప్రిల్ 2024
పేజీలు : 10

## ఇంటర్మీడియెట్‌లో సత్తాచాటిన బీజేఎంసీ విద్యార్థి మనోజ్ఞను అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 26) : తెలంగాణ ప్రభుత్వం కష్టపడి చదువుకునే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాధానగర్‌కు చెందిన సోమిశెట్టి రవికాంత్ కుమార్తె అనుజ్ఞ ఇంటర్మీడియెట్‌లో 993 మార్కులు సాధించింది. శుక్రవారం ఈ మేరకు అనుజ్ఞను సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పిలిపించి ఆ విద్యార్థిని అభినందించారు. అనంతరం విద్యార్థిని అనుజ్ఞ మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతో అత్యధిక మార్కులు సాధించానని తెలిపింది. ఇలాగే తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తానని విద్యార్థి మనోజ్ఞ వివరించింది. సీఎం రేవంత్‌రెడ్డి తనను అభినందించడం సంతోషంగా ఉందని వివరించింది.

### దళిత, గిరిజన, బలహీన వర్గాల బిడ్డలారా

# తస్మాత్ జాగ్రత

- బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్‌లు ఉండనే ఉండవు
- అందుకే కమలం పార్టీని ఓడించండి...హస్తం గుర్తుకే ఓటేయ్యండి
- చేవెళ్ల లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26): బీజేపీ మూ డోసారి అధికారంలోకి వస్తే దేశంలో ఇప్పు డున్న రిజర్వే షనులు అన్నీ రద్దయిపోతాయని చేవెళ్ల లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి హెచ్చరించారు.

మిగతా 2లో

### చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని దేశంలో అత్యుత్తమ స్థానంలో ఉంచేందుకే

# "సంకల్ప పత్రాన్ని"రూపొందించా...

- కేంద్రం నిధులతోనే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పనులు
- చేవెళ్ల ప్రాంతానికి విద్య, వైద్యంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తా
- చేవెళ్లను మోడీ సహకారంతో మిల్లెట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతా
- రిజర్వేషన్లకు రక్షణ బీజేపీ పార్టీతోనే సాధ్యం
- విలేకర్ల సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- సంకల్ప పత్రం పేరుతో రూపొందించిన చేవెళ్ల మేనిఫెస్టోను విడుదల చేసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్26):చే వెళ్ల పార్లమెంట్ స్థానాన్ని దేశంలోనే అత్యుత్తమ స్థానంలో ఉంచేందుకే "సంకల్ప పత్రం"ను రూపొందించానని చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన రంగారెడ్డి జిల్లా మొయి నాబాద్ మండలం అజీజ్‌నగర్ స్టేజి వద్ద గల బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి చేవెళ్ల ప్రాంతానికి ప్రత్యేకంగా రూపొందించిన ఎన్నికల మేనిఫెస్టోను సంకల్ప పత్రాన్ని విడుదల చేశారు.అన ంతరం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... తనను గెలిపించడం ద్వారా నియోజకవర్గ ప్రజలకు రాబోయే ఐదేళ్లలో చేయనున్న పనులను సంకల్ప పత్రం పేరిట ప్రజల ముందుకు తీసుకొచ్చానని తెలిపారు.చేవెళ్లను దేశంలో అత్యుత్తమ పార్లమెంట్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం కోసం ఈ సంకల్ప పత్రాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు.అత్యంత వైవిధ్యత కలిగిన చేవెళ్ల నియోజకవర్గంలో 29 లక్షల మంది విభిన్న కులాలు, మతాలు, భాషా బేధాలు కలిగిన వారు ఉన్నారని ఆయన చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు, గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు అనుగుణంగా తన సంకల్ప పత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు.

మిగతా 2లో

# ఎన్నిక ప్రక్రియలో సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలి



### ఎన్నికల రిటర్నింగ్ సహాయ అధికారి సూరజ్‌కుమార్

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 26):

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సిబ్బంది సమర్ధవంతంగా పనిచేయాలని కందుకూరు ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ సహాయ అధికారి సూరజ్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నియోజకవర్గంలోని తహసీల్దార్‌లు, సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఓటింగ్ శాతం పెంచే విధంగా కృషి చేయాలని, ఆయా బీఎల్‌వోల ద్వారా ప్రతి ఓటరుకు స్లిప్‌లను వంద శాతం పంపిణీ చేసే విధంగా దృష్టి సారించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వ హించకుండా తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మహేశ్వరం, కందుకూరు,బాలాపూర్ తహసీల్దార్‌లు విజయలక్ష్మి, కె.గోపాల్, మాధవిరెడ్డి, మున్సిపల్ కమీషనర్లు చంద్రశేఖర్, రఘు, ఎంపీడీవోలు బి.సరిత, శైలజారెడ్డి, నాయబ్ తహ సీల్దార్ ( ఎలక్షన్) కె.శేఖర్, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# ఇద్దరు అధికారులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్


సస్పెండ్ అయిన డిప్యూటి తహసీల్దార్ కిష్టయ్య

కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 26 ): ఇద్దరు రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు కొందుర్గు తహసీల్దార్ రమేష్ కుమార్ తెలిపారు. శుక్ర వారం ఆ ఉత్తర్వులను ఇద్దరు రెవెన్యూ అధికారులకు స్థానిక తహసీల్దార్ అందజేశారు. ఆర్మీ జవాన్ ( అశోక్‌రెడ్డి) కు సంబందించిన భూమి విషయంలో రికార్డుల కోసం దరఖాస్తులు పెట్టుకోగా అందుకుగాను కొందుర్గు డిప్యూటి తహసీల్దార్ కిష్టయ్య రికార్డు సెక్షన్ అధికారి బాల్‌రాజ్ లు కలిసి రూ. 40వేలు డిమాండ్ చేసి లంచం తీసుకున్నారని ఆర్మీ జవాన్ ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదులో భాగంగానే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సమగ్ర దర్యాప్తు చేసి ఇద్దరు రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు జారీ చేశారని కొందుర్గు తహసీల్దార్ రమేష్‌కుమార్ తెలిపారు. దేశానికి సేవలంధిస్తున్న ఆర్మీ జవాన్ వద్ద రెవెన్యూ అధికారులు లంచాలు తీసుకోవడం దౌర్భాగ్యమైన చర్య అని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని దేశంలో అత్యుత్తమ స్థానంలో ఉంచేందుకే

# "సంకల్ప పత్రాన్ని"రూపొందించా...



**మొదటిపేజీ తరువాయి...** ఎంపీగా ఈ ప్రాంతానికి విద్య, వైద్యంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. కేంద్ర నిధులతో విద్య, వైద్యం కల్పించడంతోపాటు ప్రైవేట్ స్కూలు, ఆసుపత్రిలో విషయంలో నియంత్రణ చర్యలు చేపడతానన్నారు. గోవా తరహాలో కమ్యూనిటీ స్కూల్స్ తీసుకొచ్చి అధిక ఫీజుల భారం లేకుండా చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. చేవెళ్ల ప్రాంత యువతను వేధిస్తున్న అతి ప్రధాన సమస్య నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కృషి చేస్తానన్నారు. భారీ పెట్టుబడులు తీసుకురావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల్లో శిక్షణను ఇప్పించి ఆర్థికంగా బలోపేతం చేస్తానన్నారు. తమ గ్రామంలోనే ఉంటూ ఉపాధి పొందే అవకాశాన్ని ఇక్కడ యువకులకు అందిస్తానన్నారు. తాండూరు కందిపప్పుకు జియోగ్రాఫికల్ ఇండికేషన్ తీసుకురావడంలో తానే ముఖ్య పాత్ర పోషించానని ఆయన చెప్పారు. స్థానికంగా పండే పంటలకు అధిక ధరలు దక్కేలా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. చేవెళ్లను నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో మిల్లెట్స్ హబ్ గా తీర్చి దిద్దుతానని ఆయన చెప్పారు.

★కేంద్ర నిధులతో పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు....

చేవెళ్ల ప్రాంతానికి సాగునీరు అందించే పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తానని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుండి అధిక మొత్తంలో నిధులు తీసుకొస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆ నిధులతో కృష్ణాజిల్లాలను జూరాల నుండి నేరుగా తాండూరు, వికారాబాద్ ప్రాంతాలకు మళ్లించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రాణహిత చేవెళ్ల పథకం రద్దు చేయడం ద్వారా వచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మన ప్రాంతానికి ఎలాంటి లాభం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

★అంత్యోదయ స్ఫూర్తితో చేవెళ్ల ప్రాంతంలోని అర్హులకు ఇండ్లు,జీవనోపాధి కోసం లోన్లు.....

అంత్యోదయ స్ఫూర్తితో తాను ఎంపీ గా ఎన్నికైన వెంటనే చేవెళ్ల ప్రాంతంలోని అర్హులందరికీ ఇండ్లు, జీవనోపాధి కోసం లోన్లు కల్పిస్తానని ఆయన పేర్కొన్నారు. అంత్యోదయ విధానంలో లాగా తక్కువ స్థాయి నుండి పెద్ద మొత్తంలో నిధులను కేటాయిస్తానన్నారు. ఆయుష్మాన్ భారత్, ఫసల్ బీమా యోజన వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను చెవెళ్ల ప్రజలకు అందేలా చూస్తానని ఆయన స్పష్టం చేశారు.

★రిజర్వేషన్లకు రక్షణ బీజేపీతోనే..

బిజెపి మరోసారి అధికారంలోకొస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయన్న ప్రతిపక్షాల విమర్శలను కొండా విశ్వేశ్వర్ రెడ్డి తిప్పి కొట్టారు. అంబేద్కర్ చెప్పిన మార్గంలోనే ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధిని ముందుకు తీసుకుపోతున్నారని ఆయన గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం కేవలం మతపరమైన రిజర్వేషన్లను మాత్రమే ఎత్తివేస్తుందని వాటి ద్వారా ఓబిసి, ఎస్సీ, ఎస్టి వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని పరిష్కరిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్. రత్నం, బిజెపి హైదరాబాద్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ అంజన కుమార్ గౌడ్, స్పోక్ పర్సన్స్ సునీత రెడ్డి, వీరేందర్ గౌడ్, బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కంజర్ల ప్రకాష్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, చేవెళ్ల ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ రాజవర్ధన్ రెడ్డి, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ అమరేందర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్. పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్నంలో జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26):భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం నుండి రాత్ర 8 గంటల వరకు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ చౌరస్తా లో కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ కథ ముగిసిందని కూతురు కవిత తో పాటు కెసిఆర్ కూడా జైలు పోవడం ఖాయమన్నారు. మా కుటుంబ సభ్యులు ఎవరు ఎంపీ టికెట్ ఆశించలేదని, చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తానని మాట ఇచ్చానని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో 3లక్షల మెజారిటీతో గెలిపించుకుంటామని, హరీష్ రావు రాజీనామా చేస్తానని దొంగ మాటలు మాట్లాడే ముందు తన మామ కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని లేకపోతే తల కోసుకుంటానని చెప్పిన మామ తలను ముందు తీసుకురావాలని తర్వాతే ఆరు పథకాల గురించి మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి టిసి మైపాల్, సీనియర్ ఈసీ శేఖర్ గౌడ్, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, మున్సిపల్ చైర్ప ర్సన్ కప్పరి స్రవంతి చందు, వివిధ మండలాల అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మేడిపల్లిలో కమాన్ ఏర్పాట్‌ను తొలగించాలి

### గ్రామ సెక్రెటరీ వినతి పత్రం అందజేత



యాచారం మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 26): మండల పరిధిలో నకర్త మేడిపల్లి లో హనుమాన్ గుడి సమీపంలో కొంతమంది గ్రామానికి వ్యతిరేకంగా ఒక వర్గానికి చెందిన వారు కమాన్ ఏర్పాటు చేయడం సంఘటన చోటు చసుకుంది. శుక్రవారం అనంతరం.. గ్రామ యువకులు అందరూ గ్రామ సెక్రెటరీ. గ్రామపంచాయతీ కార్యాలయంలో కలిసి కమాన్ ఏర్పాటు ను వెంటనే తొలగించాలని గ్రామ సెక్రెటరీ కి వినతపత్రం అందజేశారు.. గతంలో రెండు సంవత్సరాల క్రితం ఇదే సంఘటన గ్రామపంచాయతీ కార్యాలయంలో గొడవ జరిగిందన్నారు. అదే రోడ్డులో గ్రామపంచాయతీ తీర్మానంతో సిసి రోడ్డు డ్రైనేజీ ఏర్పాటు చేశారు. అదే వర్గం చెందిన వాళ్ళు ప్రస్తుతం కమాన్ ను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఎటువంటి గొడవలు కైనా సిద్ధంగా ఉన్నామని గ్రామ యువకులు సవాలు విసిరారు. వెంటనే కమాన్ తొలగించాలని ఫార్మా పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులకు. యాచారం ఎంపీటీవ కు చెప్పినట్లు తెలిపారు.

## దళిత, గిరిజన, బలహీన వర్గాల బిడ్డలారా

# తస్మాత్ జాగ్రత

**మొదటిపేజీ తరువాయి...**ఆర్.ఎస్.ఎస్.ఏర్పడి వందేళ్లు అవుతున్న సందర్భంగా కాశాయ పార్టీ ఈ నిర్ణయం తీసుకోబోతోందని ఆయన ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దేశంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పుణ్యమానీ దళితులు, గిరిజనులు, ఇతర బడుగు బలహీన వర్గాల వారు, మహిళలు రాజ్యాంగబద్ధంగా రిజర్వేషనల ఫలితాలను అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తే, పార్లమెంటు లో మూడింట రెండొంతుల మెజారిటీతో రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్ లను రద్దు చేయొచ్చని బీజేపీ భావిస్తోందని తెలిపారు. అందుకే ఈసారి 400కు పైగా ఎంపీ సీట్లు సాధిస్తామంటూ ఆ పార్టీ నేతలు ఉదరగొడుతున్నారని వివరించారు. అదే జరిగి బీజేపీ బంపర్ మెజారిటీతో అధికారం లోకి వస్తే, రాజ్యాంగాన్ని మార్చటం ఖాయమనీ, దాంతో రిజర్వేషనులు ఇక మరిచి పోవాల్సిందేనని హెచ్చరించారు. అందువల్ల బీజేపీని ఎత్తి పరిస్థితుల్లోనూ ఓడించాలని రంజిత్ రెడ్డి పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గంలో చెయ్యి గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ముమ్మరంగా బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

కొంపల్లి మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ మరింత జోరు పెంచించి. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు జనంలోకి క్షేత్రస్థాయిలో వెళ్లి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూనే, మరో వైపు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జిహెచ్ఎంసి డివిజన్లలో మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని కార్పొరేటర్లు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. **127 – రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలో..** 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనిలలో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ నాయకులతో కలిసి ముమ్మర ప్రకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి సంక్షేమ పథకాలు అన్ని బంద్ అయ్యాయని, సంక్షేమ పథకాలను తిరిగి పునః ప్రారంభించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కొట్లాడే నాయకుడిని గెలిపించాలని కోరారు.

**129 – సూరారం కాలనీ డివిజన్ లో...** 129 – సూరారం డివిజన్ పరిధిలలో హేమలత సురేష్ రెడ్డి పలు కాలనీలలో కలియ తిరుగుతూ ముమ్మర ప్రచారం నిర్వహించారు.

## అంతర్జాతీయ సెల్ ఫోన్స్ స్నాచింగ్, స్మగ్లింగ్ ముఠాను పట్టుకున్న నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు



**మొదటిపేజీ తరువాయి...** సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,సౌత్ జోన్ టీమ్, బండ్లగూడ పోలీసులు సంయుక్తంగాకల్సి అంతర్జాతీయ సెల్‌ఫోన్ స్నాచింగ్,స్మగ్లింగ్ ముఠాను పట్టుకుని,వారివద్దనుంచి సుమారు కోటి 75లక్షల విలువగల ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నగర పోలీస్ కమీషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.....నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో చాలా మేరకు సెల్‌ఫోన్ల స్నాచింగ్,స్మగ్లింగ్ కేసులు కొనసాగడమేగాక, దొంగిలించిన సెల్‌ఫోన్లనుంచి విలువైన పరికరాలను తీసుకుని,ఇతర సెల్‌ఫోన్లలో అమర్చి,ప్రముఖ కంపెనీల సెల్‌ఫోన్ల మాదిరిగా తయారుచేసి,అక్రమంగా మార్కెట్‌లో అధిక ధరకు అమ్ముతున్నట్లు నగర పోలీసుల విచారణలో తేలిందని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ ముఠాలో నగరంకు చెందిన మహ్మద్ ముజామ్మిల్,సయ్యద్ అబ్రార్,సయ్యద్ సలీమ్,పఠాన్ రబ్బానీ ఖాన్,మహ్మద్ అథర్,మహ్మద్ జాకీర్,షేక్ అజ్వార్,మహ్మద్ ఖాజా నిజాముద్దీన్,సయ్యద్ లాయ్‌ఖ్,షేక్ అజ్వార్ మోయినుద్దీన్,మహ్మద్ షఫీ,జె. యలమంద రెడ్డితోపాటు సుడాన్ దేశానికి చెందిన ఖాలీద్ అబ్‌దెలబగి మహ్మద్ అల్‌బాద్వి,అబ్‌డాలేలాహ్ అహ్మద్ ఉస్మాన్ బాబికర్,అయ్‌మిన్ మహ్మద్ సాలిహ్ అబ్దల్లా,అనస్ సిద్దిగ్ అబ్‌డెల్‌గాడేర్ అహ్మద్,ఓమర్ అబ్‌డాల్లా ఏల్‌టయెబ్ మహ్మద్‌లుకల్సి అంతర్జాతీయ ముఠాగా ఏర్పడి,అక్రమంగా సెల్‌ఫోన్ స్నాచింగ్,స్మగ్లింగ్ కార్యకలాపాలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్నా ఈ ఘరానా అంతర్జాతీయ ముఠాను తమ పోలీసులు మాటువేసి,అంతర్జాతీయ ముఠాను పట్టుకుని,వారివద్దనుంచి సుమారు కోటి,75లక్షల విలువైన సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డి.సి.పి.,ఇతర డి.సి.పి .లు,ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు.,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్ పార్లమెంట్ స్ట్రాంగ్ రూమ్స్-కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ ,డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోగల ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు పి.ఐ. శ్రీవిద్య పరిశీలించారు. శుక్రవారం హైదరాబాద్ పార్లమెంటరి నియోజకవర్గంనకు సంబంధించిన మాసబ్ ట్యాంకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల,నిజాం కళాశాల,కోఠి,ఉస్మానియా మహిళా యూనివర్సిటీల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాలు,డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టితోకల్సి ప్రత్యేకంగా పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రారా,ఏ.సి.పి. మహ్మద్ ఫయాజ్,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో మహిపాల్‌రెడ్డి,ఏ.ఆర్.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బీజేపీవైపే... మరోసారి మోదీ ప్రధాని కావడం ఖాయం

- కాంగ్రెస్ 6 గ్యారంటీలు అమలు చేసి ఓట్లు అడగాలి
- బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణ



విలేకరులతో మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణ

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26): ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపే ఉన్నారని, మరోసారి మోదీ ప్రధాని కావడం ఖాయమని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణ అన్నారు. శుక్రవారం కొడంగల్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూనంచంద్‌లాహోటీ నివాసంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి సీఎం రేవంత్‌రెడ్డి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఈ ప్రాంతంలోని ఇంటింటికి సంక్షేమ పథకాలు అందాయని, అందుకే ఓట్లు అడుగుతున్నామన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్నీ కుట్రలు చేసినా తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు కొడంగల్ నియోజకవర్గంలో కళాశాలలు, విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. బీమా, నెట్టెంపాడు ప్రాజెక్టుల కోసం నిరాహార దీక్షలు చేసిన ఘనత తనకే దక్కుతుందన్నారు. పాలమూర్-రంగారెడ్డి ప్రాజెక్టు కోసం పోరాటం చేయడం జరిగిందని, కొత్త తెలంగాణ రాష్ట్రంలో పాలమూర్-రంగారెడ్డి ప్రాజెక్టు పేరును మార్చి, జీవో నెంబరును సైతం మారిస్తే దాని గురించి తాను ప్రస్తావించడం జరిగిందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ అప్పుడు ప్రాజెక్టు డిజైన్ మారిస్తే ఒక్కసారి కూడా సీఎం రేవంత్‌రెడ్డి పార్లమెంట్‌లో మాట్లాడలేదని ఆరోపించారు. తనను విమర్శించేందుకు ఎలాంటి ఆరోపణలు లేకపోవడంతో ఓట్ల కోసం తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. పాలమూర్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు మంజూర్ చేయించడం జరిగిందని, హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిని అభివద్ధి చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. తనను ఎదుర్కొనేందుకు దమ్ము లేక 7 మంది ఎమ్మెల్యేలతో ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయం అన్నారు. సమావేశంలో బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రభారి రాజవర్ధన్‌రెడ్డి, పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానందరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూనంచంద్‌లాహోటీ, సీనియర్ నాయకులు నాగురావు నామాజీ, అసెంబ్లీ కన్వీనర్ కుంద్రు నర్సిములు, కో కన్వీనర్ కోటకొండ రాము, కొడంగల్ పట్టణ అధ్యక్షుడు జీ.సర్వేశ్వర్, నాయకులు నాగులపల్లి ప్రతాప్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శుభ కార్యాల్లో పాల్గొన్న తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

- ప్రజాప్రతినిధులు, నేతలతో కలిసి పాల్గొన్న పైలెట్



శుభ కార్యాల్లో పాల్గొన్న రోహిత్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26)ః తాండూరు పట్టణంతో పాటు సెగ్మెంట్ లో నీ వివిధ గ్రామాల్లో శుక్రవారం నాడు జరిగిన వివిధ శుభ కార్యక్రమాలలో తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు నేతలతో కలిసి ఆయన శుభ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరిని పైలెట్ రోహిత్ రెడ్డి ఎంతో ఆప్యాయంగా పలకరించారు. తమ తమ శుభ కార్యక్రమాలకు రోహిత్ రెడ్డి రావడంతో నిర్వాహకులు కుడా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో బి ఆర్ ఎస్ పార్టీ నేతలు నర్సిరెడ్డి, శ్రీనివాస్ చారి, నర్సింహులు, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఉమాశంకర్, రమేష్, కృష్ణ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో ధూం ధాంగా జరిగిన కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీ

- ర్యాలీలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే ఇతరులు



ర్యాలీ లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26)ః తాండూరు పట్టణములో శుక్రవారం నాడు సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ర్యాలీ ధూం ధాం గా సాగింది. పట్టణంలోనీ విలియమున్ స్కూల్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోనీ ఇందిరా చౌక్, బస్ స్టేషన్, యాదిరెడ్డి చౌక్ ల మీదిగా సాయి పూర్ లో నీ బొనమ్మ గుడి వరకు జోరు హోరుగా సాగింది. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోదరుడు శ్రీనివాస్ రెడ్డిలు స్వయంగా బైక్ లు నడిపిస్తూ ముందుకు సాగారు. వారి వెంట పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో బైక్ ల పై బయలు దేరారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి , ఎంపీ రంజిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం బోనమ్మ గుడి దగ్గర స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసమే పనిచేస్తుందని అన్నారు. మాయ మాటలతో బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ లూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. తనను గెలిపిస్తే ఎంతో అభివృద్ధి సాధిస్తాను అని చెప్పారు. తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలుపించవల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. తనను గెలిపించిన మాదిరిగానే ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి నీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, దరసింగ్, పురుషోత్తం రావు, రవి గౌడ్, ప్రభాకర్ గౌడ్, సురేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తరుణ్ తొందరపాటుతో గందరగోళం

- జాతీయ స్థాయిలో 231 ర్యాంకర్ హర్యానాకు చెందిన తరుణ్
- వికారాబాద్ బుల్లోడు కాదు



పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 26)ః ఇటీవలే యూపీఎస్సీ జాతీయ స్థాయిలో 231 ర్యాంకు సాధించినట్లు వచ్చిన కథనాలు పూడూరు మండల పరిధిలోని మంచన్పల్లి గ్రామానికి చెందిన దయ్యాల తరుణ్ కు పెద్ద షాక్ తగిలింది. హాల్ టికెట్ ఆధారంగా 231ర్యాంక్ తరుణ్ అనే పేరుతో హర్యానాకు చెందిన యువకుడు సాధించినట్లు గుర్తించారు. వికారాబాద్ జిల్లాకు చెందిన తరుణ్ క్రాస్ చెక్ చేసుకోకపోవడంతో యువకుడు పొరపాటు పడినట్లు గ్రామస్తులు తెలిపారు. జాతీయస్థాయి ర్యాంక్ సాధించిన తరుణ్ తను కాదని వేరే తరుణ్ ఉన్నట్లు లేటుగా తెలుసుకున్నారు. ఈ విషయాన్ని నిజ నిర్ధారణ చేసుకునేందుకు అందుబాటులో లేకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తున్నారు.

# ఎంసీపల్లి చౌరస్తాలో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు

- నిబంధనలకు నీళ్లు ఒదిలిన అధికారులు
- నోటీసులకే పరిమితం - చర్యలు శూన్యం











శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26):మేడ్చల్ జిల్లా లోని మూడు చింతలపల్లి మండల కేంద్రంలో (ఎంసీపల్లి) చౌరస్తాలో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు అంతే లేకుండా పోయింది..

వివరాల్లోకి వెళితే..

మూఢుచింతల పల్లి మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డు కు ఇరువైపులా అనుమతులు లేకుండా టీ పాయింట్ల కు, బహుళ అంతస్తుల భవన నిర్మాణం కొరకు సెల్లార్ లు తీస్తున్నారు.అధికారులు నిబంధనల ప్రకారం అనుమతులు లేని అక్రమ నిర్మాణాలకు నోటీసులు అందజేసి,నోటీసు లో తెలుపబడిన సమయం ముగిసిన తర్వాత కూడా ఎటువంటి చర్యలు తీసుకోకుండా సంబందిత కార్యదర్శి చోద్యం చూస్తుందడం వెనుక అంతర్యమేంటో అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇలా మెతక వైఖరి అనంతరం అక్రమ నిర్మాణాలు పూర్తై అటు పిమ్మట ఇదే అధికారులు అసెస్మెంట్ పేరుతో ఇంటి నంబర్ ఇచ్చి,పన్నులు వసూలు చేస్తూ... అనుమతులకు రావాల్సిన ఆదాయానికి భారీ ఎత్తున గండి కొడుతున్నారనడంలో అతిశయోక్తి లేదని గ్రామస్తులు మండి పడుతున్నారు.జిల్లా పంచాయతీ అధికారులు ఇక నైనా నోటీసుల వెనుక అంతర్యంను పసిగట్టి ఇలాంటి అక్రమ నిర్మాణాలకు పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# మే నెలలో మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రిలో సదరం క్యాంపులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26)ః మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో దివ్యాంగులకు వచ్చే నెల 02, 09,16,23,30 తేదీలలో.. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి మేడ్చల్ జిల్లాలోని, మల్కాజిగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో సదరం క్యాంపుల ను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీ ణాభివృద్ధి అధికారి సాంబ శివ రావు తెలిపారు.ఓ ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడిస్తూ, జిల్లాలోని దివ్యాంగులు తమ సమీపంలోనిమీసేవ కేంద్రాలలో ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి స్లాట్స్ అందుబాటులో ఉంటాయన్నారు. అభ్యర్థులు ఆధార్ కార్డ్, పోటో, స్లాట్ బుక్ చేసుకున్న రశీదు, మెడికల్ రిపోర్ట్స్ తో నిర్ణయించిన తేదీలలో మల్కాజిగిరి లోని ప్రభుత్వ ఏరియా ఆ సుపత్రిలో నిర్వహిస్తున్న సదరం క్యాంపుకు హజర్ కావాలని ఆయన సూచించారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఐనెల్లి ఉపసర్పంచ్ వెంకటేష్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 26)ః పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించి, అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.అనంతరం ఐనెల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్. తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## యువత స్వశక్తితో ఉన్నతంగా ఎదగాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 26): యువత పట్టుదలతో ముందుకు సాగి స్వశక్తితో ఉన్నతంగా ఎదగాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. విద్యావంతులైన యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురుచూడకుండ నిపుణత కలగిన రంగంలో స్వయం ఉపాధిని ఎంచుకొని మరో పదిమందికి ఉపాధినివ్వడంతో పాటు తమ కుటుంబాలకు అండగా వుండాలని ఆయన ఆకాంక్షించారు. కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవస్థానం వద్ద స్థానిక యువకులు ప్రవీణ్, పవన్ లు ఏర్పాటు చేసిన చాయ్ దునియా టీ పాయింట్‌ను శుక్రవారం టిపిసిసి సభ్యులు ఆయల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,ఎంపిపి దేపావత్ కమ్లీమోత్యానాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్యానాయక్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువతనుద్దేశించి మాట్లాడుతూ యువత ఎవరిపై ఆధారపడి ఉండకుండా స్వయం ఉపాధిరంగాన్ని ఎన్నుకొని తమ కుటుంబాన్ని పోషించుకుంటూ సమాజంలో మంచి విలువలతో మెలగాలని కోరారు. ఈ సందర్భంగా టీ పాయింట్‌ను ఏర్పాటుచేసిన ఇరువురు యువకులను ఆయన అభినందించారు. అంతకుముందు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేతలను ప్రవీణ్, పవన్ పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, రాంచందర్‌నాయక్, కిషన్‌నాయక్, రామదాస్ నాయక్, ప్రవీణ్, సుక్కో, శివ తదితరులు పాల్గొన్నారు.

## అసమర్థ బీఆర్ఎస్ పార్టీ నాయకులా... కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించేది !



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 26): రైతులు, ప్రజలకు ఇచ్చిన హమీలను నెరవేర్చడంలో విఫలమైన అసమర్థత గల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం సిగ్గుచేటని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి విమర్శించారు. చేవేళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపుకై మండలంలోని కొత్తూర్‌లో ఇంటింటి ప్రచారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2018 ఎన్నికల్లో లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ హమీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 2023 వరకు ఐదు సంవత్సరాలలో ఋణమాఫీ చేయడంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విపలమైందన్నారు. రాష్ట్ర ఖజానాను ఖాలీతో దివాళ తీయించి 7 లక్షల కోట్ల రూపాయల అప్పును ప్రజలపై మోపి, పార్లమెంట్ ఎన్నికల్లో లబ్దిపొంది ఉనికిని కాపాడుకోవడానికి ప్రజలను, రైతులను ప్రక్కతోవ పట్టించాడానికే వెకిలి చేష్టలు, పిచ్చి ఆరోపణలు చేస్తున్నారని, దానిలో భాగంగానే హరీష్ రావు రాజీనామా అంటూ కొత్త నాటకం తెర లేపారని కప్పాటి విమర్శించారు. నాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చి హమీ మేరకు అధికారం లోకి వచ్చిన రెండ మాసాలలోనే రైతు ఋణ మాఫీ అమలు దిశగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకుని అమలు మార్గాలపైన కసరత్తు మొదలు పెట్టి అధికారుల నుంచి ప్రభుత్వం పూర్తి లెక్కలు తీసుకుంటుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ప్రస్తులం సుమారు 39 లక్షల మంది రైతులు బ్యాంకులలో, ప్రాథమిక సహకార సంఘాలలో ఋణ గ్రహితలుగా ఉన్నారన్నారు. ప్రస్తుత రైతుల అప్పులను అసలు, వడ్డి లెక్కగట్టి 2 లక్షల ఋణమాఫీ చేయడానికి దాదాపు 32 వేల కోట్ల రూపాయలు అవసరం కానున్నాయని, ఇంతలోనే ఎన్నికల కోడ్ అడ్డురావడంతో ఋణ మాఫీ జాప్యం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టు 15 లోపు ఋణమాఫీ చేస్తానని ప్రకటిస్తే, నేడు బీఆర్ఎస్ నాయకులు అవాస్తవాలతో ఆరోపణలు చేయడం తగదని పాండురంగారెడ్డి హితవు పలికారు.

## కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలి



కందుకూరు,మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 26): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవేళ్ళ నియోజకవర్గం కాంగ్రె స్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాదాపూర్, కొత్తూర్ గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. జంగారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఆదిమూలపు శ్రీకాంత్ అధ్యక్షతన ఇంటింటికి తిరిగి రంజిత్‌రెడ్డి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి రంజిత్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డి,సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, బాల్‌రామ్, మంద సాయిలు, పల్స శ్రీనివాస్ గౌడ్, గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎండి.అయూబ్, కరుణాకర్‌రెడ్డి, మహేందర్, ప్రవీణ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి
- ఇంటింటికి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



★★రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సబావత్ కృష్ణ నాయక్ ఆద్వర్యంలో కొత్తూర్, గపూర్‌నగర్ గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గడపగడప ప్రచారంలో ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రంజిత్‌రెడ్డికి ఓటు వేసి గెలిపిస్తామని ప్రజలు ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రచారంలో కప్పాటి పాండురంగారెడ్డి, బొక్క భూపాల్‌రెడ్డి, కత్తుల వెంకటేష్, సయ్యద్ అజీజ్, బుక్క పాండురంగారెడ్డి, ఓర్సు వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షుడు పెరుమల్ల శేఖ ర్, సంఘం మహేందర్, తిరుపతిరెడ్డి, దర్శన్,శంకరయ్య, అండెకార్ కుమార్,మీగడ యాదగిరి, వేముల మైసయ్య, రాజు, శ్రీను,రవికాంత్ రెడ్డి, దనుంజయ పాల్గొన్నారు.

## మూడోసారి మోడీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యం

-బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి -కేసారంలో బీజేపీ ప్రచారం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 26) :దేశంలో మూడోసారి మోడీని ప్రధానిని చేయడమే లక్ష్యంతో బీజేపీ కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా చేవెళ్ల



మండల పరిధిలోని కేసారం గ్రామంలో శుక్రవారం ప్రచారం నిర్వహించి కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మోడీని మరోసారి ప్రధానిని చేయాలంటే చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీజేపీ అధికారంలో ఉంటే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల పట్టణ అధ్యక్షులు గాజులగూడ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నాగరాజు, మధుకర్‌రెడ్డి, చాకలి శ్రీనివాస్, ఏ.శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## రంజిత్ రెడ్డి ఒంటెద్దు పోకడ చర్యలు మానుకోవాలి

- కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులకు గుర్తింపు లేదు - కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నసిరుద్దీన్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి




శంకర్పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 27) ఎంపీ రంజిత్ రెడ్డి ఒంటెద్దు పోకడ చర్యలు మానుకోవాలని, కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డ నాయకులను గుర్తించకపోతే కాంగ్రెస్ పార్టీ మనుగడ సాధ్యం కాదని శంకర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నసిరుద్దిన్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డిలు అన్నారు. గురువారం రోజున శంకర్పల్లి పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి కష్టపడ్డ నాయకులను మరిచి పార్టీ అధికారంలోకి రాగానే ఎంపీ రంజిత్ రెడ్డి లాంటివారు ఇతర పార్టీల నుంచి వచ్చే నాయకులకు గుర్తింపు ఇవ్వడం హీనమైన చర్య అని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీ, ఫామ్ హౌస్ రాజకీయాలు చేసేవారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఫామ్ హౌస్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీలోకి ఇతర పార్టీల నాయకులను చేర్చుకునేటప్పుడు, పార్టీ పునాదుల నుండి కష్టపడ్డ నాయకులకు సమాచారం ఇవ్వకుండా ఒంటెత్తు పోకడ కార్యక్రమాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ రంజిత్ రెడ్డి తన స్వార్థం కోసం, గతంలో భీమ్ భరత్ ఓటమికి కృాఎషిచేసిన వారికి గుర్తింపు ఎక్కువ ఇస్తున్నారని అన్నారు. ఎంపీ రంజిత్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్ మాటలు నమ్ముకుంటే కాంగ్రెస్ పార్టీ పూర్తిగ బ్రష్టు పట్టిపోతుందని అన్నారు. ఇప్పటికైనా రంజిత్ రెడ్డి తన తీరు మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీకి కష్టకాలం తప్పదని అన్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు తాము పార్టీ కోసం సొంత ఖర్చులు పెట్టుకున్నామని అన్నారు. ఇప్పటికైనా ఎంపీ రంజిత్ రెడ్డి ఎవ్వరి మాటలు వినకుండా గతంలో పార్టీకి కష్టపడ్డ నాయకులను గుర్తు పెట్టుకోవాలని, ఇప్పటికీ పార్టీలో ఎంతోమందికి అన్యాయం జరుగుతుందని, మునుముందు పార్టీలో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగారెడ్డి, నరసింహారెడ్డి, రాజిరెడ్డి, ఏనుగు నరసింహారెడ్డి, విష్ణు, కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, అధికారులు విధులు నిర్వహించాలి

### టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్26)ఃపార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ,అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల విధులను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు.జరగబోయే లోక్ సభ ఎన్నికల ఏర్పాట్లపై పలు సుచనలను చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత ఓటరు జాబితా పూర్తి అయినందున ప్రతి నియోజకవర్గం వారిగా ఒక టీం ను ఏర్పాటు చేసి ఓటరు జాబితా ను ప్రింట్ తీసుకొని గుర్తించిన రాజకీయ పార్టీల వారికీ అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ నెంబర్ పూర్తి చిరునామా కరెక్ట్ గా ఉన్నాయా లేదా అని చెక్ చేసుకోవాలని,ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని , ఓటరు స్లిప్పుల పంపిణీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రారంభించాలని, ఓటరు సమాచార స్లిపులు కుటుంబ సభ్యులకే అందజేసే విధంగా ఏర్పాట్లు చేయాలనీ, పోస్టల్ బ్యాలట్ , ఫార్మ్ 12కు సంబంధించి రెండు రోజుల్లో పూర్తి చేసి కవరింగ్ లేట ర్ తో పాటు సంబంధిత రిటర్నింగ్ అధికారికి అందజేయాలని ఆదేశించారు. ఇతర జిల్లాల ఉద్యోగులకు సంబంధించి ఓటరు స్పెషలిటి సెంటర్ ఏర్పాటు కు ప్లాన్ చేయాలనీ, ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు, ఓపిఓ లకు మాస్టర్ ట్రైనర్స్ తో రెండవ విడత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలనీ, 17 సి,పిఓ డైరి పై పూర్తి అవగాహనా కలిపించాలని ఆదేశించారు.



సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించాలని, ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టిబృందాలు పకడ్బందిగా పని చేయాలనీ,సి విజిల్ పర్మిషన్స్ తీసుకోవాలని, రాజకీయ పార్టీల వారు విడియో, ఆడియో కాంటెంట్ కు సంబంధించి పెన్ డ్రైవ్ ఇస్తే చెక్ చేసి ఏం సి ఏం సి ద్వార ద్వార పర్మిషన్ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ వారిగా మేటిరియల్ చెక్ చేసుకోవాలి, ప్రతి సమావేశాలకు పర్మిషన్ తీసుకోవాలి, ఏం సి సి వాయి లేషన్ జరుగకుండా చూడాలన్నారు.ప్రతి పోలింగ్ స్టేషన్ లో టెంట్స్ , త్రాగు నీరు , వికలాంగుల కోసం వీలు చైర్ ఏర్పాటు చేయాలనీ ,ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరుగకుండ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్సు లో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, వాసు చంద్ర,శ్రీనివాసరావు, తహసిల్దార్లు సంబంధిత అధికారులు ఉన్నారు.

# ప్రజల మంచి కోసం అహర్నిశలు శ్రమించే రంజిత్ రెడ్డిని భారీ మోజారిటీతో గెలిపించండి

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సతీమణి జి.సీతా రెడ్డి
- వికారాబాద్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సీతారెడ్డి



వికారాబాద్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీతారెడ్డి.

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏప్రిల్26)ఃప్రజల మంచి కోసం అహర్నిశలు శ్రమించే రంజిత్ రెడ్డిని భారీ మోజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సతీమణి గడ్డం సీతా రెడ్డి తెలిపారు.శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ మున్సిపల్‌లోని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి నివాసానికి విచ్చేసి అల్పాహార విందులో పాల్గొన్నారు.అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ప్రముఖుల నివాసాలకు చేరుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఈ ప్రాంత అభివృద్ధి కోసం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. సౌమ్యుడు, మృదుస్వభావి, ఆపదలో ఎవరినైనా ఆదుకునే మంచి



గుణం ఉన్న నాయకుడు రంజిత్ రెడ్డిని తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అన్ని కులాలను, మతాలను ఏకతాటిపై తీసుకువచ్చి భారతదేశాన్ని సుభిక్షంగా ఉంచాలని ఆలోచిస్తుందని గడిచిన 10 ఏళ్లలో మోదీ చేసిన అభివృద్ధి శూన్యం మని అన్నారు. ముఖ్యంగా వికారాబాద్ ప్రాంతానికి భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం గురి చేసిందని, వికారాబాద్ మున్సిపల్ కు రావలసిన సాటిలైట్ నిధులను రాకుండా చేసిన ఘనత బిజెపి పార్టీకి దక్కుతుందని ఆమె తెలిపారు.తెలంగాణ శాసనసభాపతి,వికారాబాద్ శాసనస భ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సహాకారంతో వికారాబాద్ నియోజకవర్గంలో రంజిత్ రెడ్డికి భారీ మెజార్టీ లభిస్తుందని దీమా వ్యక్తం చేశారు.భారత్ జోడో యాత్ర వల్ల రాహుల్ గాంధీ ప్రజల్లో మంచి అభిమానం లభించిందని, ఈసారి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని, కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత,కౌన్సిలర్‌లు మురళి, దేవి రెడ్యానాయక్, నాయకులు దోమ శ్రీధర్,శ్రీనివాస్ ముదిరాజ్,ప్రభాకర్ రెడ్డి, సురేష్,యాదగిరి, జంగయ్య,దేవి, అర్చన,పల్లవి, విజయ్, నరేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 9,83,740 ఓటర్లు...

- **4,85,748 పురుష ఓటర్లు, 4,97,957 మహిళ ఓటర్లు,35 థర్డ్ జెండర్ ఓటర్లు**
- **తుది జాబితాను ప్రకటించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (నవంబర్ 11) ఃపార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొత్తం 9,83,740 ఓటర్లతో కూడిన తుది ముసాయిదా జాబితాను శుక్రవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి విడుదల చేశారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 9,83,740 ఓటర్లు ఉండగా అందులో మహిళ ఓటర్లే అత్యధికంగా ఉన్నారు.జిల్లా వ్యాప్తంగా 4,85,748 మంది పురుష ఓటర్లు,4,97,957 మంది మహిళ ఓటర్లు,35 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, పరిగి,కొడంగల్,తాండూరు నాలుగు నియోజకవర్గాల్లో పరిగి నియోజకవర్గంలో అత్యధికంగా ఓటర్లు ఉండగా,వికారాబాద్ నియోజక వర్గంలో తక్కువ ఓటర్లు ఉన్నారు.పరిగి నియోజక వర్గంలో మొత్తం 2,66,819 మంది ఓటర్లు ఉండగా అందులో 1,33,818 మంది పురుష ఓటర్లు, 1,32,992 మంది మహిళ ఓటర్లు,9 గురు థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.వికారాబాద్ నియోజక వర్గంలో మొత్తం 2,31,717 మంది ఓటర్లు ఉండగా అందులో 1,15,041 మంది పురుష ఓటర్లు,1,16,662 మంది మహిళ ఓటర్లు,14 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.తాండూరు నియోజకవర్గంలో మొత్తం 2,43,244 మంది ఓటర్లు ఉండగా అందులో 1,17,872 మంది పురుష ఓటర్లు,1,25,365 మంది మహిళ ఓటర్లు,07 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.అదే



విధంగా కొడంగల్ నియోజకవర్గంలో మొత్తం 2,41,960 మంది ఓటర్లు ఉండగా అందులో 1,19,017 మంది పురుష ఓటర్లు,1,22,938 మంది మహిళ ఓటర్లు,05 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. వికారాబాద్, పరిగి,తాండూరు నియోజకవర్గాలకు చెందిన ఓటర్లు చేవెళ్ల పార్లమెంట్ స్థానానికి ఓట్లు వేయనుండగా,కొడంగల్ నియోజకవర్గానికి చెందిన ఓటర్లు మహబుబ్ నగర్ పార్లమెంట్ స్థానానికి జరుగునున్న ఎన్నికలో తమ ఓటు వేయనున్నారు.

కొండాకు అండగా... కొండ విశ్వేశ్వర్ రెడ్డికి

# మద్దతుగా బిజెపి శ్రేణుల ప్రచారం



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26)ఃచేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లపూర్ గ్రామంలో మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకట్రామిరెడ్డి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు, గ్రామంలోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదల కోసం పాటుపడుతున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని ప్రజలకు వివరించారు. నరేంద్ర మోడీ బీద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఉచిత సిలిండర్లు, ఉపాదా హామీ కూలీలకు 3వందల రూపాయలు పెంచడం, కిసాన్ సమ్మాన్ నిధి కింద ఏడాదికి 6వేల రూపాయలు ఇవ్వడం చాలా అభినందనీయం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 6హామీల్లో ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు సిహెచ్ హనుమంతు, పాశం నరసింహారెడ్డి, బీజేవైఎం పరిగి అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, బూత్ అధ్యక్షులు పుట్టపాటి అంజయ్య, కొండ గోపాల్, మండల ఉపాధ్యక్షులు కొండ ఆంజనేయులు, బుర్క బాలు, పర్వతపురం కృష్ణయ్య, పర్వతపురం చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పట్టిష్ట బందోభస్తు, నిఘా మధ్య ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలి

- ఎన్నికల పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్
- వికారాబాద్‌లో ఈవీఎం స్ట్రాంగ్ రూం పరిశీలన



మేరినాట్ స్కూల్‌లోని ఈవీఎం స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్26)ఃఎన్నికలు గట్టి నిఘా, బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఎన్నికల పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్ తెలిపారు. పార్లమెంటరీ ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం ఆయన వికారాబాద్ నియోజకవర్గం మేరీ ఏ నాట్ పాఠశాలలో భద్రపరిచిన ఈవీఎం, వివి ప్యాట్ ల స్ట్రాంగ్ రూమును జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ లతో కలిసి సందర్శించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతకు విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పలకరించి, వారికి ఉన్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు.అంతకుముందు కలెక్టరేట్ కు విచ్చేసిన ఎన్నికల పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్ ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్, వికారాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ లు పుష్ప గుచ్చాలతో స్వాగతించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.



పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్‌కు బొకే అందజేస్తున్న కలెక్టర్, ఎస్పీ

# ఎన్ఆర్ఈజిఎస్ పనులు అనుకున్న లక్ష్యం మేరకు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలి

**టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(ఏప్రిల్26): జిల్లాలో ఎన్ఆర్ఇజిఎస్ పనులు అనుకున్న లక్ష్యం మేరకు అన్ని గ్రామ పంచాయతి పరిధిలో గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనులు పూర్తి చేయుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సంబంధిత అధికారులతో టెలికాన్ఫారెన్సులో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....జాతీయ ఉపాధి హామీ క్రింద చేపట్టే పనులకు లేబర్ మొబిలైజేషన్ జరిగితేనే గ్రామా అభివృద్ధి పనులు జరుగుతాయని,మే చివరి వరకు ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు.ఏ గ్రామ పంచాయతిలో ఎంత మంది లేబర్ ను సమీకరిస్తునారు, ఎంత వర్క్ జరుగుతుంది,అనుకున్న టార్గెట్ ఎంత రిపోర్ట్ పంపించాలన్నారు. ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులలో లేబర్ సమీకరణ చేస్తూ లక్ష్యం మేరకు అంచనా ప్రకారం ముందుకు వెళ్ళాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. లేబర్ సమీకరణ పై మండలం వారిగా ఏ మండలం లో ఎంత మంది లేబర్ వస్తున్నారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.అన్ని గ్రామ పంచాయతిలలో గ్రామ ప్రజలకు త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని, ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే వెంటనే సంబంధిత అధికారులు తాగు నీటి సరపరా కు ప్రత్యామ్న్యాయ ఏర్పాట్లు చేయాలనీ అన్నారు.గ్రామాలలో ప్రజలకు ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా పక్షులకు ప్రతి గ్రామం లో కార్యాలయాలలో ప్లాస్టిక్ పెద్ద బౌల్స్ ఏర్పాటు చేసి నీటిని నింపి పెట్టాలని, అదేవిధంగా పశువులకు నీటి తొట్లు శుభ్రం చేసి నీటిని ఏర్పాటు చేయాలన్నారు.ఈ టెలి కాన్ఫరెన్సులో డి ఆర్ డి ఏ శ్రీనివాస్,డిపిఓ జయసుధ , ఏం పి డి ఓ లు, ఏం పి ఓ లు సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# బీజేపీ పారిశ్రామిక వ్యక్తులకు కొమ్ము కాస్తుంది

- బిజెపికో,ఒక మతానికో చెందినవాడు కాదు శ్రీరామచంద్రుడు... శ్రీరామచంద్రుడు అందరివాడు
- కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల ప్రాంతంలో ఏమి చేశాడు, ఎంతమందిని గుర్తుపడతాడు
- చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి
- రంజిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డి.

తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(ఏప్రిల్26):కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం పారిశ్రామిక వ్యక్తులకు అనుకులంగా పనిచేస్తుందని, దేశాన్ని కాపాడుకునేందుకు బీజేపీ కి హటావో.. దేశ్ కో బచావో నినాదంతో ముందుకు సాగాలని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ఆయన తాండూర్ మండలంలోని మల్కాపూర్,కరణ్ కోట్ గ్రామాలలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు, పరిపాలనను కొనసాగిస్తుందన్నారు.జాతీయ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను చౌకగా స్వదేశీ, విదేశీ వ్యాపారులకు పారిశ్రామికవేత్తలకు అమ్మేస్తున్నారని ఆరోపించారు. డీజిల్, పెట్రోలు, వంటగ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. బీజేపీ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేయాలన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధానమంత్రి ఉద్యోగాలు ఇవ్వకపోగా నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారన్నారు. కనీస వేతనాలు అమలుచేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేస్తూ ప్రజా సంపదను లూటీ చేస్తున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న పని గంటలను తగ్గిస్తూ యాజమాన్యాలకు అనుకూలంగా రోజుకు 12 నుంచి 15 గంటల పని చేయిస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన తప్పు పట్టారు.బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్మికులు, ప్రజలు, ఉద్యోగులు ఐక్యంగా బిజెపిని ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేంద్రంలో అధికారంలోకి వచ్చే విధంగా మీ ఓటు ఆయుధంతో బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లాప్పుడు బడుగు,



బలహీన వర్గాలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారం ఇచ్చే విధంగా ప్రజలు ఓటు వేయాలని ఆయన తెలిపారు.తాండూరు ప్రాంతంలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి కృషి కృషి చేస్తానని తెలిపారు.6 గ్యారంటీలో 4 గ్యారంటీలు పూర్తి చేశామని మిగిలిన రెండు గ్యారెంటీలను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.శ్రీరామచంద్రుడు బిజెపి దేవుడు కాదని, శ్రీరామా చంద్రుడు అందరివాడు అన్నారు.చేవెళ్ల ఎంపి అభ్యర్థిగా బీజేపీ పార్టీ నుంచి పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎవరిని గుర్తుపడతారని, తెలుగే మాట్లాడడానికి రాని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్లే పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఏమి చేస్తారని ఆయన ప్రశ్నించారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.....పార్లమెంటు ఎన్నికల్లో రంజిత్ రెడ్డిని అత్యదిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి,రంజిత్ రెడ్డి సహకారంతో తాండూరు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ విజయలక్ష్మి పండుగ, రవీందర్ గౌడ్, పెద్దేముల్ జడ్పిటిసి దారాసింగ్,జనార్దన్ రెడ్డి, తాండూర్ మండల పార్టీ అధ్యక్షులు జన్ని నాగప్ప,డాక్టర్ సంపత్ కుమార్,ఉత్తం చంద్, శ్రీనివాస్, మేఘనాథ్ గౌడ్,సాయిలు,పెద్దేముల్ మండలపార్టీ అధ్యక్షులు గోపాల్, శరన్ బసప్ప,మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, ఎంపీటీసీ శివకుమార్ , జర్నప్ప,బసప్ప,సుధాకర్ ,రామచంద్ర రెడ్డి, మల్ రెడ్డి, శ్రీశైలం గౌడ్ వెంకటేష్ రాజు గౌడ్, భాస్కర్, రవిసింది, పండరి, హర్షవర్ధన్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, జగదీష్, కేకే గోపాల్, పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# పట్టుబడ్డ గంజాయి

**ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ అధికారులు**

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 26): వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో సుమారు 465 గ్రాముల గంజాయి పట్టుబడ్డట్లు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్‌డెంట్ కె. శ్రీనివాస్ తెలిపారు. వికారాబాద్ పట్టణంలోని గంగారం (16వ వార్డు)కు చెందిన సాయి కుమార్, అరుణ్ కుమార్‌లు ఇద్దరు బీదర్‌నుండి వికారాబాద్‌కు గంజాయి ని తరలిస్తుండగా వారిపై అనుమానం వచ్చి అదుపులోకి తీసుకోగా వారి వద్ద 465 గ్రాముల గంజాయిని గుర్తించినట్లు తెలిపారు. వీరు తరుచూ రైల్వే స్టేషన్ పరిసరాలలో చిన్నచిన్న గంజాయి ప్యాకెట్లు అమ్ముతుంటారని తెలిపారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుల్స్ శివప్రసాద్, విష్ణువర్ధన్‌రెడ్డి,రవికిరణ్ తదితరులు ఉన్నారు.



# బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారంలో బిజెపి నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26):చేవెళ్ళ పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా చౌడపూర్ మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షుడు బందయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయం తథ్యమని అన్నారు. కేంద్రంలో బాధ్యతలు చేపట్టబోయేది బిజెపి ప్రభుత్వమే అని దిమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడి ఆధ్వర్యంలో దేశం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల యువమోర్చా అధ్యక్షులు శరత్, సీనియర్ నాయకులు కటికే నర్సోజీ, బూత్ అధ్యక్షులు కావాలి నరేష్, సింగరమోని శ్రీను, మొగిలిగిద్ద రమేష్, యువ నాయకులు నవీన్, రమేష్, చెన్నయ్య, వెంకటేష్, నరేష్, సోమయ్య, ఎరుకలి శరత్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఓటర్ స్లిప్పుల పంపిణీ



ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్న తహసిల్దార్ మురళీధర్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26):మండలంలో ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తామని తహసిల్దార్ మురళీధర్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని కామునిపల్లి, బండవెల్కిచర్ల గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్ స్లిప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మే 6 వరకు బిఎల్ఓల ద్వారా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తామని తహసిల్దార్ తెలిపారు. ప్రభుత్వంచే గుర్తించబడిన ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకువచ్చి కూడా పోలింగ్ రోజు నిర్భయంగా ఓటు వేయవచ్చని పేర్కొన్నారు.

# ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన ఎన్నికల పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఏఫ్రిల్ 26): జిల్లా పోలీస్ కార్యాలయా నికి శుక్రవారం ఎన్నికల పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్ విచ్చేశారు.ఎస్పీ కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పైన చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పాలిసెట్ ప్రవేశ పరీక్షక కొరకు విద్యార్థులకు ఉచిత శిక్షణ

- వికారాబాద్ జిల్లా పాలిసెట్ కోర్డినేటర్, ప్రిన్సిపాల్ ఎం. పరమేశ్వర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఏఫ్రిల్26) : పాలిటెక్నిక్, కళాశాల అధ్యాపకుల ఆధ్వర్యంలో పాలిసెట్ ప్రవేశ పరీక్షక కొరకు విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వికారాబాద్ జిల్లా పాలిసెట్ కోర్డినేటర్, ప్రిన్సిపాల్ ఎం. పరమేశ్వర్ తెలిపారు. వచ్చే నెల 24న ప్రవేశ పరీక్ష ఉన్న నేపథ్యనీలో వికారాబాద్ పాలిటెక్నిక్, కళాశాలలో మే నెల 1 నుండి 21వ తేదీ వరకు శిక్షణ తరగతులను నిర్వహించను న్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవలు అందించడం అదృష్టంగా భావించాలి

● జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ● ట్రైనీ కలెక్టర్‌గా శిక్షణపూర్తిచేసుకున్న అమిత్ నారాయణ్‌కు ఘన వీడ్కోలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్26):ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నతస్థానంలో ఉండి ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవలు అందించడం అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.శుక్రవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలు నందు వికారాబాద్ జిల్లా లో ఒక సంవత్సరం ట్రైనీ కలెక్టర్ గా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని వెళ్ళుతున్న అమిత్ నారాయణ వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణా క్యాడర్ లో మంచి పోస్టింగ్ ఇచ్చి, ప్రభుత్వ ఉద్యోగిగా సర్వీసు చేయడం అదృష్టమని, ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేసే నిర్ణయాలు ఉండాలని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగిగా విధులలో చేరినప్పటి నుండి పదవి విరమణ పొందే వరకు కూడా అదే చిరునవ్వుతో పని చేయాలనీ తెలిపారు.అసోషియేషన్, మీడియా, ఉద్యోగులను కలుపుకొని ఫ్రెండ్లీ పరిపాలన అందించే విధంగా ముందుకెళ్లాలని సూచించారు. సర్వీసు తో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ సభ్యులను చూడాల్సి ఉంటుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో పోస్టల్ బ్యాలట్ విషయంలో మంచి సేవలు అందించారని , ఇంకా ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మంచి సేవలు అందించాలని ,వికారాబాదు జిల్లా ను గుర్తుపెట్టుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ట్రైనీ కలెక్టర్ అమిత్ నారాయణ మాట్లాడుతూ.....జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో ఏ సమస్య రాకుండా శిక్షణ పూర్తి చేసుకున్నని , మొదటగా ధారూర్ మండలం ఏం పి డి ఓ గా చే శానని , రెవెన్యు సర్వీసు తెలుసుకోవడం,పోస్టల్ బ్యాలట్ నిర్వహించడం మంచి అనుభవం వచ్చిందని , అందరికి అభినందనలు తెలిపారు.అదనపు కలెక్టర్ లు రాహుల్ శర్మ , లింగ్యా నాయక్, ఆర్‌డిఓలు ఈ సందర్భంగా ఆయనతో ఉన్న సానిహిత్యాన్ని గుర్తు చేశారు. జిల్లా అధికారులు అభినందలను తెలిపారు. జిల్లా కు ట్రైని కలెక్టర్ గా వచ్చిన ఉమా హారతి గారికి వెల్కమ్ చెప్పారు.

# రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

● రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ● 15 రోజులు నా కోసం పని చేస్తే.. 5 ఏళ్లు మీ కోసం పని చేస్తా ● కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి



బంటారం, మేజర్ న్యూస్(ఏప్రిల్ 26) : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి బంటారం మండల కేంద్రంలోని సుధాకర్ గౌడ్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని



మాట్లాడుతూ... చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని గెలిపిస్తే చేవెళ్ల పార్లమెంట్ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ గా తాను, ఎంపీగా రంజిత్ రెడ్డి ముగ్గురం కలిసి వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ...15 రోజులు నా గెలుపు కోసం పని చేస్తే,5 ఏళ్లు మీకోసం నేను పని చేస్తానని హామీ ఇచ్చారు. కావున ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రసాద్ కుమార్ కూతురు అనన్య చేతన్,బంటారం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వెంకటేశం, బంటారం జడ్పీటిసి కోటపల్లి సంతోష రాజు, ఎంపీపీ ప్రభాకర్, ఎస్సీ సెల్ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ రాజు, కోటపల్లి పార్టీ ప్రెసిడెంట్ నర్సింగ్ నాయక్ ,మాజీ పార్టీ అధ్యక్షుడు వహీద్ ,మైనార్టీ అధ్యక్షుడు కరీంపూర్ అయుబ అన్సారీ ,రొంపల్లి మాజీ సర్పంచ్ సంగమేష్, రాధాకృష్ణ, బంటారం ఎస్సీ సెల్ నాయకుడు నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి బీసీల సత్తా చూపించాలి

● మండల అధ్యక్షులు ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్ ● దేవునిఎర్రవల్లిలో బీఆర్ఎస్ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 26) : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించి బీసీలా సత్తా చూపించాలని మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్ అన్నారు. మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తరపున ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ వంద రోజుల పాలనలో రాష్ట్రం అథోగతి పాలైందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 14ఏళ్ల పోరాటంలో సాధించుకున్న తెలంగాణను పదేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. కేసీఆర్ తెలంగాణను బంగారు తెలంగాణగా మారిస్తే కాంగ్రెస్ వంద రోజుల పాలనలో ప్రజలను అతలాకుతలం చేసిందన్నారు. రాష్ట్రంలో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. కాంగ్రెస్ వ్యతిరేక పాలనను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలన్నారు. కాంగ్రెస్ మెడలు వంచాలంటే చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని, కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వంగా శ్రీధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నర్సింలు, మాజీ సర్పంచ్ శేరి శివారెడ్డి, నాయకులు మద్దెల చింటూ, చాకలి కృష్ణ, నర్సింలు,రాములు, రాంప్రసాద్, రామగౌడ్, అబ్దుల్‌గని, మల్లేష్, రాజు తదితరులు ఉన్నారు.



కారు గుర్తుకు ఓటు వేయాలని నాయకుల ప్రచారం

# కందుకూరులో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

● కిషన్‌రెడ్డి సమక్షంలో చేరిన ఏఎంసీ మాజీ డైరెక్టర్ రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 26): ప్రధానమంత్రి నరేంద్రమోడి పరిపాలనకు ఆకర్షితులై బీజేపీ పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయి.శుక్రవారం మహేశ్వరం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జిట్టె రాజేందర్‌రెడ్డి, కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి ఆద్వర్యంలో కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు కాషాయ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... రానున్న లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేయాలని, ప్రధానమంత్రి నరేంద్రమోడి మూడవ సారి ప్రధాని కావడం ఖాయమన్నారు. 15 రోజుల పాటు ప్రతి కార్యకర్త ఒక సైనికునిగా పని చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో టంకరి మధుసూధన్‌రెడ్డి, కొంతం మోహన్‌రెడ్డి, కళ్లెం సురేందర్‌రెడ్డి, సురసాని దేవేందర్‌రెడ్డి, కళ్ళెం వినోద్‌రెడ్డి, దేరంగుల శ్రీశైలం, కళ్ళెం ప్రకాష్ రెడ్డి, కార్యక్రమంలో సీనియర్ నాయకులు పున్న బిక్షపతి, కొతం జంగారెడ్డి, కళ్ళెం సుదాకర్‌రెడ్డి, సురసాని భూమిరెడ్డి, కళ్ళెం చెన్నారెడ్డి, జైపాల్ నాయక్, ఎల్మటి అశోక్‌రెడ్డి, సామల దయాకర్‌రెడ్డి, బండ జంగయ్య, బండ నర్సింహ, మోడి జంగయ్య, సందీప్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన .ఏవో అరుణకుమార్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26 )ఆమనగల్లు పట్టణంలోనివ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మండల వ్యవసాయ అధికారిని అరుణకుమారి పరిశీలించారు. ఇందులో భాగంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన వరి ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది రైతులకు ధాన్యాన్ని ఆరబెట్టి, చెత్త మట్టి, పెల్లలు ఇతర పంటలకు సంబంధించిన గింజలు లేకుండా తీసుకువచ్చినచో మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. సరిగా ధాన్యాన్ని ఎండబెట్టి 17% తేమ ఉండేలా చూడాలని సూచించారు. రైతులు ప్రభుత్వ నిబంధనలు ప్రమాణాలు పాటించి అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ పిఎసిఎస్ ఇంచార్జీ పద్మాకర్, రైతులు రామస్వామి, పద్మనాయక్, లక్ష్మి, యాదయ్య నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్‌లో ఎవరిది తప్పిదం – ఎవరు ఐఏఎస్...!

● తరుణ్ మహరాజ్ ఐఎఎస్ ర్యాంక్ పొందినట్లు ప్రచారం ● యువకుడి తొందరపాటుతో నెలకోన్న గందరగోళం ● హర్యానా అబ్బాయి తరుణ్ జాతీయ స్థాయిలో 231 ర్యాంక్ పొందినట్లు గుర్తింపు ● నిజ నిర్దారణ చేసేందుకు అందుబాటులో లేని యువకుడు



పూడూరు,మేజర్‌న్యూస్(ఏప్రిల్26):ఇటీవల వెలువడిన యూపీఎస్సీ సివిల్స్ పలితాల్లో వికారాబాద్ జిల్లా పూడూరు మండలానికి చెందిన దయ్యాల తరుణ్ మహారాజ్‌కు జాతీయ స్థాయిలో 231 ర్యాంకు సాధించినట్లు వచ్చిన కథనాలు ఇప్పుడు తప్పుడు కథనాలుగా నిర్ధారణ అయ్యాయి.దీంతో సివిల్స్‌లో ర్యాంక్ సాధించినట్లు ప్రచారం చేసుకున్న వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని మంచన్‌పల్లి గ్రామానికి చెందిన దయ్యాల తరుణ్‌కు పెద్ద షాక్ తగిలినట్లు అయ్యింది. హాల్ టికెట్ ఆధారంగా సివిల్స్ ఫలితాల్లో 231ర్యాంక్ పొందింది మంచన్‌పల్లికి చెందిన తరుణ్ మహారాజ్ కాదని హార్యానా రాష్ట్రనికి చెందిన తరుణ్ అని తేలింది.ఇద్దరూ పేర్లు తరుణ్‌గా ఉండటం ఇంటి పేర్లు లేకపోవడంతో మంచన్‌పల్లికి చెందిన తరుణ్ కుమార్ క్రాస్ చెక్ చేసుకోకపోవడంతో యువకుడు పొరపాటు పడినట్లు గ్రామస్తులు తెలిపారు. సివిల్స్‌లో జాతీయ స్థాయి ర్యాంక్ సాధించిన తరుణ్ తను కాదని వేరే ఇతర తరుణ్ ఉన్నట్లు లేటుగా తెలుసుకున్నారు.ఈ విషయాన్ని నిజ నిర్ధారణ చేసుకునేందుకు తరుణ్ అందుబాటులో లేకపోవడంతో పలు అనుమానాలకు గ్రామస్థులు తావిస్తున్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కేఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 26):
దోమ మండలపరిధిలోని మైలారం గ్రామంలో శ్రీ పరమేశ్వర, గణపతి, ఆంజనేయ, నవగ్రహ, ధ్వజ, నాభిశిల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, లింగయ్య, గోవర్ధన్, మాజీ సర్పంచ్ రాజు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మైసమ్మ గుడి పునఃనిర్మాణానికి భూమి పూజ



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26): తెలంగాణ రాష్ట్ర సభ అధిపతి గడ్డం ప్రసాద్ కుమార్ పామ్ హౌస్‌లో మైసమ్మ గుడి పునర్నిర్మాణం చేపట్టాలనే సంకల్పంతో శుక్రవారం తెలంగాణ సభాపతి, ఎమ్మెల్యే ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు బెల్కా టూర్ గ్రామ సర్పంచ్ మధు దంపతులు భూమి పూజ నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణతో కార్యక్రమం నిర్వహించారు.

## విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి

- మోమిన్ పేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఎల్ లక్ష్మారెడ్డి, ఇన్చార్జి మల్లేష్ యాదవ్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 26): మోమిన్ పేట మేజర్ న్యూస్‌చేవెళ్ల పార్లమెంటు బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని మోమిన్ పేట మండల ఇంచార్జ్ మల్లేష్ యాదవ్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఎల్ లక్ష్మారెడ్డిఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం మండల పరిధిలోని అమ్రాది కుర్దు, అమ్రాది కలాం గ్రామాలలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని చూసి తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మైపాల్, బీజేవైఎం మండలాధ్యక్షుడు ఆ శిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, కార్యదర్శి నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, బూత్ అధ్యక్షులు రాజశేఖర్, సంగమేష్, సంగారెడ్డి, గణేష్, విట్టల్ చెన్నారెడ్డి, రమేష్, శ్రీకాంత్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 30న ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ రాక

### మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి .ఆనంద్



సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద్.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 26): మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి మద్దతు ఇచ్చి గెలిపించుకోవాలనె కోణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమావేశం ఈనెల 30న వికారాబాద్‌లో మధ్యాహ్నం మూడు గంటలకు జరుగుతుందని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నట్లు మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి .ఆనంద్ తెలిపారు.ఈ సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తానం నర్సింలు, మాదిగ ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు అనంతయ్య, నర్సింలు, మహాజన సోషలిస్ట్ పార్టీ మోమిన్ పెట్ మండల ఇన్చార్జి సమృద్ధి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐతో సాంకేతిక రంగంలో అనేక మార్పులు




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఏప్రిల్, 26): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో అధునాతన కంప్యూటింగ్‌పై విశిష్ట ఉపన్యాస శ్రేణి 2024 రెండవ సిరీస్‌ను గూగుల్ సీనియర్ సొల్యూషన్స్ కన్సల్టెంట్ మానస ఇనంపూడి ముఖ్యఅతిథిగా హాజరై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం హెడ్ డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏఐతో సాంకేతిక రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని, ఆ దిశగా విద్యార్థులు నైపుణ్యత పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోరంజన్ దాస్, కోకన్వీనర్ పి.అర్చన, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ రాజేశ్వర్, ఎస్.అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 26):దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన 2000--2001 బ్యాచ్ విద్యార్థులు దోమ సమీపంలో ఉన్న ఎస్‌జి గార్డెన్స్‌లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాచికి విద్యను బోధించినటువంటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బ్యాచికి సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు పదో తరగతి ఘనంగా ఉపాధ్యాయులకు ఘనంగా స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన చేసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... దాదాపు 22 సంవత్సరాల్లో గడిచిన ఎస్ఎస్‌సి బ్యాచ్ తమను గుర్తుంచుకొని ప్రత్యేకంగా ఆహ్వాన పలికి సన్మానించడం చాలా సంతోషపరిచింద ని వారు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులుకొంతమంది ప్రభుత్వంలో కొంతమంది బిజినెస్ చేస్తూ మరి కొంతమంది వివిధ రంగాల్లో స్థిరపడడం చాలా గర్వంగా ఉందని వారు అన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ తాము ఎంత ఎదుగుతున్న దానికి మూల కారణం చదువు చెప్పిన ఉపాధ్యాయులేనని వారు నేర్పిన క్రమశిక్షణ వల్లనే వివిధ స్థానాల్లో స్థిరపడడం జరిగిందని వారు చదివిన సమయంలో గడిచిన జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,మహేందర్ ప్రమోద్ రెడ్డి, గోవింద్, శ్రీనివాస్, శ్రీనివాస్ ,గీత, భ్రమరాంబ, హుస్సేన్, శివశంకర్.. ఆ బ్యాచ్ కి సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దోమ మాజీ సర్పంచ్ రాజిరెడ్డినీవిద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



పోచమ్మతండాలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26): మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కొడంగల్ మండలంలోని పోచమ్మతండాలో శుక్రవారం గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజునాయక్, మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు శంకర్‌నాయక్ తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అన్నీ వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటేసి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## చలో పాలమూర్ బహిరంగ సభను జయప్రదం చేయాలి



విలేకరులతో మాట్లాడుతున్న అంబేడ్కర్ సంఘం నాయకులు, రాజ్యాంగ పరిరక్షణ కమిటీ సభ్యులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26): రాజ్యాంగాన్ని రక్షించుకుందాం...దేశాన్ని కాపాడుకుందామనే నినాదంతో శనివారం సాయంత్రం 4 గంటలకు మహబూబ్‌నగర్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని అంబేడ్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, రాజ్యాంగ పరిరక్షణ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ రేగడిమైలారం శ్రీనివాస్, మండల కన్వీనర్‌లు ఏర్పుల మోహన్, జగన్‌మోహన్, నవాజ్ తదితరులు కోరారు. శుక్రవా రం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకుందాం.. .దేశాన్ని కాపాడుకుందామని తెలిపారు. మనుధర్మ రాజ్యాంగ వద్దు, భారత రాజ్యాంగం కావాలంటూ మహబూబ్‌నగర్‌లో జరిగే బహిరంగ సభకు ప్రొఫెసర్‌లు కోదండరాం, కాశీం, హరగోపాల్, దాసురాంనాయక్, ఆశీర్వాదం, అమీర్‌అలీఖా న్, యోగేంద్రయాదవ్ తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వివిధ ప్రజా సంఘాల నాయకులు, అంబేడ్కర్ వాదులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## ఇంటర్ ఫలితాలలో ఆల్ఫోర్స్ ప్రభంజనం

### ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఏప్రిల్, 26): ఇంటర్ ఫలితాల్లో మండలంలోని అవుశాపూర్ గ్రామంలో గల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అత్యుత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో వి.అక్షయ్, ఎం.అరుణ్, ఎం.డి.జీషాన్, వి.గురుచరణ్, పి.వంశీ 470కు గాను 467 మార్కులతో రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకును, బైపీసీలో పి.జాన్సీ 435 మార్కులతో రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీలో ఎన్.జోగేశ్వర్ 990, బైపీసీలో సి.హెచ్.నిఖిల్ 990 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం అవుశాపూర్‌లోని బ్రాంచీకి విచ్చేసిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అంగ్ల బోధన మెరుగుదల కొరకు ఏయూలో రెండు రోజుల శిక్షణ తరగతులు

### ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని

### ఏయూ సీఈఓ నీలిమ సూచన

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఏప్రిల్, 26): అంగ్ల ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాన్ని మెరుగుపరుచుట కొరకు అనురాగ్ యూనివర్సిటీ అంగ్ల విభాగము ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ సీఈఓ నీలిమ తెలిపారు. ఈ నెల 29 నుండి 30 వరకు నిర్వహించు ఈ శిక్షణ తరగతుల్లో అంగ్ల భాషా ఉచ్చారణ నైపుణ్యాలు, భాషా సామర్థ్య మెరుగుదల కొరకు నేర్చుకోవాల్సిన విషయాలు, స్వతహాగా ప్రతి ఉపాధ్యాయుడు తమ బోధన నైపుణ్యాన్ని ఎలా పెంపొందించుకోవాలని దానిపై వక్తలు పాల్గొని ప్రసంగించనున్నారని ఆమె తెలిపారు. ఔత్సాహిక ఉపాధ్యాయులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైద్య ఖర్చులు అందజేత



దోమ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 226): దోమ వ ం ండ ల ప రి ధి లో ని మోత్కూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ ఖాజామియా మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చెయ్యి విరిగి, గాయాలతో బాధపడుతూ హైదరాబాద్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి అతని ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని అతని వైద్య ఖర్చుల కోసం భార్య బిస్మిల్లా కి ఆర్థిక సాయం అందించి, భరోసా కల్పించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చాపల గూడెం లక్ష్మణ్, లింగయ్య, శివ, శ్రీకాంత్,మహేందర్,రాములు,కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆర్థిక సహాయం



దోమ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 26): దోమ మండలపరిధిలోని మోత్కూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మంగలి పద్మమ్మ కొన్ని రోజుల క్రితం రెండు కళ్లు ఆపరేషన్ చేసుకున్నారు. కానీ అందులో ఒక కన్ను పూర్తిగా కోల్పోయింది రెండో కన్ను నయం కాక చూపు లేక ఆమె తలకు బలమైన గాయం తగిలింది. అదేవిధంగా ఆమె కిడ్నీ కూడా బలేదన్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆమె ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని ఆమె వైద్య ఖర్చుల కోసం కుమారుడు శ్రీకాంత్ కి ఆర్థిక సాయం అందించి, భరోసా కల్పించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చాపల గూడెం లక్ష్మణ్, లింగయ్య, శివ, శ్రీకాంత్, మహేందర్, రాములు, శ్రీశైలం, భానుచందర్, శివ, టి. శివ,కృష్ణ,కార్తీక్, వి. శివ, అరుణ్, బి.కార్తీక్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కి భారీగా నగదు తరలింపు

- చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలో భారీ మొత్తంలో పట్టుబడ్డ నగదు
- చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి

పూడూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26): ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదు తరలిస్తున్న వ్యక్తి నుంచి స్వాధీనం చేసుకున్నట్లు చేన్గొముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని అంగడిచిటం పల్లి గేటు వద్ద ఏర్పాటు చేసిన చెక్పోస్ట్ వాహనాల తనిఖీలు 2 లక్షల 37 వేల రూపాయలు రాథోడ్ కృష్ణ అనే వ్యక్తి నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రాథోడ్ కృష్ణ తండ్రి శంకర్ నాయక్ (29) వృత్తి వ్యాపారం హైదరాబాదు నుండి తన కారులో కొడంగల్ డబ్బు తీసుకుపోతుండగా బోర్డర్ చెక్పోస్ట్ వద్ద నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేలకు మించి నగదు విలువైన వస్తువులకు తప్పనిసరిగా పత్రాలు చూపించాలని సూచించారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్

- రెండు కిలోల గంజాయి స్వాధీనం



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26): బీహార్ ఒరిస్సా తదితర రాష్ట్రాల నుండి వలస వచ్చి ఐసిఎల్, పెన్నా, సిసిఐ కర్మగారాలలో పనిచేస్తామని చెప్పుతూ గంజాయి సరఫరా చేస్తూ జీవితాన్ని కొనసాగిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఎట్టకేలకు పోలీసులకు పట్టు పడ్డారు. తాండూరు నుండి కరణ్ కొట్ వెళుతున్న సమయంలో గౌతాపూర్ చెక్ పోస్టులో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు అనుమాన స్పదంగా కనిపించడంతో వారిని కరణ్ కోట్ పోలీస్ స్టేష న్ తరలించి విచారణ చేపట్టగా బీహార్ రాష్ట్రానికి చెందిన 1. అశోక్ ఖార్వాన్, రాజ్ కుమార్ దగ్గర నుండి రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని కరన్ కోట్ ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపారు. వారిద్దరిని కోర్టులో హాజరు పరచడం జరిగిందని పేర్కొన్నారు. వారి వెంట ఎంతమంది ఉన్నారు. ఇం కా ఎన్ని ముఠాలు ఉన్నాయి అనే కోణంలో విచారణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

## క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం

- కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



దోమ, మేజరన్యూస్ (ఏప్రిల్ 26): నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శరత్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పాలేపల్లి గ్రామంలో పాలేపల్లి క్రికెట్ లీగ్ టోర్నమెంట్ లో టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... క్రీడల్లో పాల్గొనే వారు గెలుపు ఓటములను సమా నంగా స్వీకరి ంచాలన్నారు. క్రీడల్లో పాల్గొంటేనే ఆరోగ్యంగా ఉండేందుకు దోహదం చేస్తుంద న్నారు.ఆరోగ్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చన్నారు. మారుతున్న కాలానుగు ణంగా ఆహారపు అలవాట్లు మారిపోవడం వల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఈనేపథ్యంలో ఆరోగ్యాలను కాపాడుకునేందుకు క్రీడలు లేదా వాకింగ్, వ్యాయామం అలవరుచుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో చాపల గూడెం లక్ష్మణ్,గోవర్ధన్, మణికంఠ, శ్రీనివాస్, శ్రీకాంత్, అంజి, దస్తయ్య, ఫారూక్, నర్సింలు, దత్తు, క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందించిన రెవెన్యూ,ఇర్రిగేషన్ అధికారులు

- చెరువులు,కుంటలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు
- ఇర్రిగేషన్ డీఈ శ్రీనివాస్

షామిర్ పేట,మేజర్ న్యూస్(ఏప్రిల్26):బొమ్మరాశి పేట పెద్ద చెరువు కబ్జా కు గురి కావల్సిందేనా..? అనే శీర్షిక శుక్రవారం ప్రచురితమైన సూర్య ప్రత్యేక కథనం పై స్పందించిన షామిర్ పేట రెవెన్యూ,ఇర్రి గేషన్ అధికారులు..శు క్రవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పెద్ద చెరువు లో వేసిన ఫ్రీ కాస్ట్ వాల్ ని ఇర్రిగేషన్ డీఈ శ్రీనివాస్ సమక్షంలో జేసిబి ల సహాయం తో తొలగించామని తెలిపారు. మండలంలోని గుర్తింపు పొందిన చేరువులు,కుంటలు,కాలువలు నిబంధనలకు విరుద్ధంగా ఎవరు అతిక్రమించిన సహించేది లేదని ఈ సందర్భంగా డీఈ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



ఏఈఈ ప్రశాంత్,వర్క్ ఇన్స్పెక్టర్ వాసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీల్ల చెరువు సుందరీకరణకు బ్రేక్

- వాకర్ ట్రాక్‌కు అనుమతి నిరాకరణ
- ఆగిపోయిన వాకర్ ట్రాక్ పనులు
- అనుమతులను నిరాకరించిన ఇరిగేషన్ శాఖ

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26) :మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గుండ్ల



పోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని నీల్ల చెరువును సుందరీకరించాల నుకున్న పనులకు బ్రేక్ పడింది. నీలం చెరువు సుందరీకరణకు ఇరిగేషన్ శాఖ అధికారులు అనుమతి నిరాకరించడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. వాకర్ ట్రాక్ కోసం చెరువుకు సమీపంలో రోడ్డును వేయడానికి మొరం సైతం వేశారు. ఇరిగేషన్ శాఖ నుండి అనుమతి లభించకపోవడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి.

నీల్ల చెరువుకు సుందరీకరణ :

గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని నీలం చెరువును సుందరీకరణ చేయాలని స్థానిక నాయకులు నిర్ణయించారు. చెరువు చుట్టూ వాకర్ ట్రాక్ ని ఏర్పాటు చేయడం, వాటికి లైటింగ్ ఏర్పాటు చేసి సుందరీకరణ చేయాలని నిర్ణయించారు. వాకర్ ట్రాక్ ను ఏర్పాటు చేస్తే ఉదయం వాకింగ్ చేసే వాళ్లకు ఆహ్లాదకరంగా ఉంటుందని భావించి ఈ చెరువును సుందరీకరణ చేయడానికి చెరువు చుట్టూ వాకర్ ట్రాక్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నీల్ల చెరువులో 5.32 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు చుట్టూ వాకర్ ట్రాక్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఇందుకోసం కొంత మొరం సైతం చెరువుకు సమీపంలో పోశారు. వాకర్ ట్రాక్ ను ఏర్పాటు చేస్తే చెరువు కుదించి పోయే ప్రమాదం ఉందని తెలిసి మ్యూచువల్ ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) 98480 03005 నంబర్ కు కాల్ చేసి వివరణ అడుగగా నేను నా ఫ్యామిలీతో బయట ఉన్న కాబట్టి ఇప్పుడు ఏ సమాచారం ఇవ్వలేనని చెప్పారు. ఇదిలా ఉంటే వాకర్ ట్రాక్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వలేమంటూ ఇరిగేషన్ శాఖ సదర్ కాంట్రాక్టర్కు గతంలో చెప్పడంతో సూర్య దినపత్రిక వివరాల కోరగా ఎలాంటి సమాచారం ఏఈ ఇవ్వలేదు.

నీల్ల చెరువు సుందరీకరణ వల్ల నాయకులకు ఎంత లాభం :

నీల్ల చెరువును సుందరీకరణ చేపట్టాలని తీసుకున్న నిర్ణయం ఎవరి కోసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ చెరువు చుట్టూ విస్తరిస్తున్న పెద్ద పెద్ద అపార్ట్మెంట్ల స్వలాభం కోసమే అని పలువురు ప్రశ్నిస్తున్నారు. చెరువు చుట్టూ భారీ స్థాయిలో అపార్ట్మెంట్లు విస్తరిస్తుడడంతో చెరువును సుందరీకరణ చేస్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెంది అపార్ట్మెంట్ లకు లాభం చేకూరే అవకాశం ఉందని ఇందుకోసమే చెరువును సుందరీకరణ చేయాలని నిర్ణయించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరో కొందరు లాభం కోసం సుందరీకరణ పేరుతో చెరువులను కుదింప చేస్తే భవిష్యత్తు ప్రజల పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అసలే చెరువులు కనిపిస్తే చాలు కబ్జాదారులు కబ్జా చేస్తూ చెరువులను మాయం చేస్తున్న ఈ రోజుల్లో ఎవరో కొందరు బడా బాబుల స్వలాభం కోసం సుందరీకరణ పేరుతో చెరువులను కుదించడం సరైన నిర్ణయం కాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మట్టి పోసి చెరును కబ్జా చేయడానికి ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని సమ్మతిత కబ్జా కోర్ల మీద కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు.

